విషయము నెం. : 248

రి.క.నెం.682/89/జి1,

విషయము : అనకాపల్లిలో - గాంధీనగర్ ఏరియాలో చర్చి ప్రార్థనా మందిరం కట్టుటకు అనుమతి గూర్చి.

---

ఎజెండా నోటు :

అనకాపల్లిలో గాంధీనగర్‌లో చర్చి ప్రార్థనా మందిరం కట్టుటకు తగు ఆమోదం నిమిత్తమై శ్రీ యం. అహమ్మద్ గారిచే సమర్పించిన ప్లానులను అనకాపల్లి, కమీషనరు, మునిసిపాలిటీ వారు నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం నకు పంపి ఆమోదించవలసినదిగా కోరి యున్నారు. అనకాపల్లిలో గాంధీనగర్‌లో యున్న సదరు చెప్పిన ప్రార్థనా మందిరపు భూమి అనధికార లేఅవుట్ లో యున్నది. అందియే గాకుండా కమీషనర్, అనకాపల్లి మునిసిపాలిటీ వారు తాను చర్చి ప్రార్థనా మందిరం నకు తగు ఆమోదం నిచ్చుటకుగాను, సదరు లేఅవుట్‌ను రెగ్యులరైజ్ చేయవలసినదిగా నగరాభివృద్ధి సంస్థను కోరి యున్నారు.

ఈ విషయమును క్షుణ్ణంగా పరిశీలించి కనుగొనునదేమనగా తగు ఏప్రోచ్ రోడ్డు లేకనే ఈ ఏరియాలో చాలా భవనములు కట్టబడి యున్నవి. కొన్ని భవనములు మాత్రం 10 అడుగుల నుండి 12 అడుగుల వరకు ఏప్రోచ్ రోడ్డు కలిగి యున్నవి. గాంధీనగర్ ఏరియాకు రోడ్డు నెట్‌వర్కు ప్లాను తయారు చేయడమైనది.

ప్రతిపాదించిన లేఅవుట్ రెగ్యులరైజేషన్‌యొక్క భూమి ఉపయోగంలు ఈ దిగువ సూచించబడినవి.

| క్రమ సంఖ్య | | విస్తీర్ణం ఎ. సెం. | శాతం |
|---|---|---|---|
| 1. | కట్టబడిన స్థలం | 1-27 | 35-28 |
| 2. | రోడ్ల స్థలం | 1-25 | 34-72 |
| 3. | ఖాళీ స్థలం | 1-08 | 30-00 |
| | మొత్తం :- | 3-60 | 100-00 |

పైన ప్రతిపాదనను ఆమోదించవచ్చునదిగా, మరియు జి.ఓ.యం.యస్. నెం.65, తే/05-02-1987దిలో సూచించిన విధముగా కావలసిన ఛార్జీలు వసూలు చేసి ప్రార్థనా మందిరము మరియు యితని నివాస గృహముల ప్లానులను ఆమోదించవలసినదిగా మునిసిపల్ కమీషనరు, అనకాపల్లి, వారిని ఆదేశించవలసినదిగా కోరడమైనది.

SUBJECT NO.248

Only the road net work is approved subject to all plot holders agreeing to leave 5' on either side for road widening and plantation to compensate lack of open space.